# అవధానం

అవధానం అనేది తెలుగు సాహిత్యంలో ఒక విశిష్ట ప్రక్రియ. సంస్కృతం, తెలుగు కాకుండా వేరే ఏ భాష లోనూ ఈ ప్రక్రియ ఉన్నట్లు కనపడదు. క్లిష్టమైన సాహితీ సమస్యలను అలవోకగా పరిష్కరిస్తూ, చమత్కార పూరణలను అవలీలగా పూరిస్తూ, అసంబద్ధ, అసందర్భ ప్రశ్నలను సమర్ధంగా ఎదుర్కొంటూ, ఆశువుగా పద్యాలు చెప్తూ - వీటన్నిటినీ ఏక కాలంలో - అవధాని చేసే సాహితీ విన్యాసమే అవధానం.

కవి యొక్క ఆశుకవిత్వ గరిమకు, సాహితీ పటిమకు, ధారణా శక్తి (గుర్తుంచుకోగల శక్తి, memorising ability)కి పాండిత ప్రకర్షకు అవధానం అత్యున్నత పరీక్ష. సాంప్రదాయికంగా జరిగే అష్టావధానంలో 8 మంది పృఛ్ఛకులు (ప్రశ్నలు అడిగేవారు) అవధాని చుట్టూ చేరి వివిధ రకాలైన ప్రశ్నలు (పాండిత్యాన్ని పరీక్షించేవి కొన్ని, అవధాని సహనాన్ని పరీక్షించేవి మరికొన్ని ) అడుగుతూ ఉంటారు. పృఛ్ఛకులు కూడా పాండిత్య పరంగా ఉద్దండులైన వారే ఉంటారు.

ఎందరో కవి పండితులు అవధాన ప్రక్రియను జయప్రదంగా చేసి పండితుల మన్ననలను పొందారు. అవధానం విజయవంతంగా చేసిన వారిని అవధాని అని అంటారు. ఏక కాలంలో తెలుగు, సంస్కృతం - రెండు భాషల లోనూ అవధానం చేసిన పండితులు ఉన్నారు.


GOVERNMENT COLLEGE RAJAMAHENDRAVARAM
ESTD 1853
An Autonomous Institution since 2000
Re-Accredited by NAAC with 'A' Grade
Jawahar Knowledge Centre
English Language Lab
GOVERNMENT COLLEGE
DST-FIST (2016 - 2021)
RUSA
Career Guidance Cell
NCC 18A BN
NCC 3A Girls BN


GOVERNMENT COLLEGE RAJAMAHENDRAVARAM
An Autonomous Institution since 2000
Re-Accredited by NAAC with 'A' Grade
GOVERNMENT COLLEGE
DST-FIST (2016 - 2021)
RUSA
Career Guidance Cell
NCC 18A BN
NCC 3A Girls BN




ESTD 1853
GOVERNMENT COLLEGE RAJAMAHENDRAVARAM
An Autonomous Institution since 2000
Re-Accredited by NAAC with "A" Grade
GOVERNMENT COLLEGE
Jawahar Knowledge Centre
Learning Resource Centre
DST-FIST (2016 - 2021)
RUSA
Career Guidance Cell
NCC 18A BN
NCC 3A Girls BN


An Autonomous Institution since 2000
Re-Accredited by NAAC with "A" Grade
GOVERNMENT COLLEGE
DST-FIST (2016 - 2021)
RUSA
Career Guidance Cell
NCC 18A BN

సాక్షి
తూర్పుగోదావరి

శుక్రవారం । 10 । జనవరి । 2025

# అవధాన కళావైభవంపై వర్క్‌షాపు







వర్క్‌షాపులో పాల్గొన్న వివిధ విభాగాల అధిపతులు

**కంబాలచెరువు:** ఆర్ట్స్ కళాశాలలోని లలిత కళలు, తెలుగు, సంస్కృత శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అవధాన కళావైభవంపై ఒక్కరోజు అంతర్జాతీయ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే మాట్లాడుతూ అవధాన వైభవం విద్యార్థులకు తెలియజేయాలన్నారు. లలిత కళల విభాగాధిపతి సీతామహాలక్ష్మి మాట్లాడుతూ సర్టిఫికెట్ కోర్స్ లలిత కళ విభాగం నుంచి విద్యార్థులకు నిర్వహించారన్నారు. తటవర్తి కళ్యాణ చక్రవర్తి ఆస్ట్రేలియా నుంచి ఆన్‌లైన్‌లో పాల్గొని కీలకోపన్యాసం చేయడం అభినందనీయమన్నారు. ఆంగ్లశాఖ నూజిళ్ళ శ్రీనివాస్ రాజమహేంద్రవరానికే తలమానికం ఆర్ట్స్ కళాశాల అనే కళాశాల గీతాలాపన చేశారు. కార్యక్రమంలో భూగర్భశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌతమ్, డాక్టర్ ఎం.సుధామయి, వృక్ష శాస్త్ర విభాగాధిపతి శ్రీనివాస్, భూగర్భ శాస్త్రవేత్త విభాగాధిపతి డాక్టర్ గౌతమ్, భౌతిక శాస్త్ర విభాగం నుంచి డాక్టర్ సంజీవ్, డాక్టర్ పీఏ సత్యనారాయణ, డాక్టర్ ప్రిస్కిల్లా పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో అవధాన కళా వైభవం

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో గురువారం అవధాన కళా వైభవం పేరుతో వర్క్యుషాప్ నిర్వహించారు. లలిత కళల విభాగాధిపతి సీతామహాలక్ష్మి అవధాన కార్యక్రమం ఉద్దేశంపై మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్‌కే, ఆంగ్ల శాఖ అధ్యాపకులు నూజిళ్ల శ్రీనివాస్, భూగర్భశాస్త్ర విభాగాధిపతి గౌతమ్, తెలుగు అధ్యాపకురాలు సుధామయి తదితరులు మాట్లాడారు. ఆర్ట్స్ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. వివిధ రకాలైన ఆహార స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర, లైఫ్ సైన్సెస్ విభాగ అధిపతులు కె.బాబు, బి.నాగేశ్వరి, అనుష, సోని, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.